ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 12.10.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపకం ఈ రోజు ఖరారయ్యే అవకాశం ఉంది.
2. కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ నేటి నుంచి భారత్, సింగపూర్, చైనాలలో దౌత్యపరమైన పర్యటన జరుపుతారు.
3. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ రోజు ఇజ్రాయెల్, ఈజిప్ట్ లలో దౌత్యపరంగా పర్యటిస్తారు.
4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, వెస్టిండిస్ జట్ల మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ మూడో రోజు లంచ్ విరామ సమయానికి వెస్టిండిస్ 8 వికెట్ల నష్టానికి 217 పరుగులు వద్ద ఆడుతోంది.

-------------------------

**BIHAR SEAT SHARING**

బీహార్ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపకం ఈ రోజు ఖరారయ్యే అవకాశం ఉంది. బీజేపీ, జనతా దళ్ యునైటెడ్, లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, హిందుస్తానీ అవాం మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పక్షాల సీనియర్ నాయకుల మధ్య అంగీకారం కుదరవచ్చు. అనంతరం అధికారికంగా ప్రకటన వెలువడుతుంది. నిజానికి నిన్ననే లాంఛన ప్రాయంగా బీహార్ సీట్ల పంపకంపై ఒప్పందం కుదురుతుందని బిహార్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ జైశ్వాల్ ప్రకటించారు. అయితే జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందూస్తానీ అవాం మోర్చా, మాజీ కేంద్ర మంత్రి ఉపేంద్ర కుష్వాహ నేతృత్వంలోని రాష్ట్రీయ

లోక్ మోర్చా, మరికొన్ని స్థానాలు తమకు ఇవ్వాలని పట్టుపట్టడంతో సీట్ల పంపకం అంశం నిన్న ఖరారు కాలేదని జైశ్వాల్ పేర్కొన్నారు. తమ భాగస్వామ్య పక్షాలకు సీట్ల కేటాయింపు అంశంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా తమ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎడతెగని చర్చలు జరిపారు.

**NSD**

--------------------

**CANADA - MINISTER**

కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ నేటి నుంచి భారత్, సింగపూర్, చైనాలలో దౌత్యపరమైన పర్యటనకు రానున్నారు. కెనడా అనుసరిస్తున్న ఇండో పసిఫిక్ వ్యూహంలో భాగంగాఈ మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ పర్యటన చేపడుతున్నారు. అనితా ఆనంద్ తమ పర్యటనలో భాగంగా కొత్త ఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తో సమావేశాల్లో పాల్గొంటారు. వివిధ అంశాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా ఈ పర్యటనలో కేంద్ర మంత్రులతో చర్చిస్తారు.

**NSD**

--------------------

**PM – HM SCINDIA**

రాజమాత విజయ రాజే సింధియా జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా శ్రద్ధాంజలి ఘటించారు. సమాజానికి ఆమె అందించిన సేవలు చిరస్మరనీయమని నరేంద్క మోదీ తమ సామాజిక మాద్యమ సందేశంలో తెలిపారు. జన సంఘ్, బీజేపీ లను పటిష్ట పరచడంలో రాజమాత ముఖ్య పాత్ర నిర్వహించారని భారతీయ సాంస్కృతిక మూలాల పట్ల ఎంతో అభినివేషం కలిగిన ఆమె ఆ మూల్యాలను పరిరక్షించేందుకు నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. పార్టీ వ్యవస్థను విస్తరింపచేసేందుకు, ప్రజల్లో అభిమానం కలిగించేందుకు విజయ రాజే సింధియా విశేష కృషి చేశారని హోం మంత్రి అమిత్ షా నివాళులర్పించారు.

**NSD**

--------------------

**Seychelles**

సీషెలస్ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డాక్టర్ ప్యాట్రిక్ హెర్మినికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. భారత్, సీషెలస్ దేశాలుహిందూ మహా సముద్ర జలాలతో ముడి పడిన వారసత్వ, ఆకాంక్షలు అవసరాలు కలిగి ఉన్నాయని సామాజిక మాధ్యమంలో తెలిపారు. ఉభయ దేశాల మధ్య కాల పరీక్షకు తట్టుకుని నిలిచిన బహుముఖ సంబంధాలు డాక్టర్ హెర్మిని అధ్యక్షులుగా మునుముందు మరింత విస్తృతమవుతాయని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

--------------------

**TRUMP'S VISIT TO ISRAEL AND EGYPT**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ ట్రంప్ ఈ రోజు ఇజ్రాయెల్, ఈజిప్ట్ లలో దౌత్యపరమైన సందర్శనకు వెళ్తున్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గాజా శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమంలోను పాల్గొంటారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధ. విరమణ ప్రకటన అనంతరం ట్రంప్ ఇజ్రాయెల్ లో పర్యటించడం ఇదే మొదటి సారి. గాజా శాంతి ప్రణాళిక  అమలు మొదటి దశ కూడా ఇదే సందర్భంలో ఉంది. ఇజ్రాయెల్ పర్యటన అనంతరం ఆయన ఈజిప్ట్ వెళతారు. హమాస్ గ్రూప్ నిరాయుధీకరణ సహా ట్రంప్ నిర్దేశించిన 21 సూత్రాల గాజా శాంతి ప్రణాళిక పై ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఈజిప్ట్ లో జరిగే చర్చల్లో ట్రంప్ పాల్గొంటారు.

**NSD**

--------------------

**ISRAEL - HAMAS PEACE SUMMIT**

గాజాలో యుద్దానికి ముగింపు పలికే లక్ష్యంతో కుదుర్చుకోనున్న ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు రేపు ఈజిప్టులోని రెడ్ సీ రిసార్ట్ షార్మ్ అల్ షేక్ లో ఉన్నత స్థాయి సదస్సు జరుగుతుందని ఈజిప్టు అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్

సీసీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహాధ్యక్షత వహించే ఈ సదస్సులో ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ సహా సుమారు 20కి పైగా దేశాల నాయకులు పాల్గొంటారు. ఈజిప్ట్,ఖతార్, తుర్కియే, అమెరికా మధ్యవర్తిత్వంతో మూడు రోజుల పాటు సాగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధ విరమణ ఒప్పందం కుదిరింది.

**NSD**

--------------------

**Hollywood legend Diane Keaton**

హాలీవుడ్ మహానటి గయానే కీటన్ నిన్న క్యాలిఫోర్ణియాలో కన్నుమూశారు.. ఆమె వయస్సు 79 సంవత్సరాలు. 1977లో హ్యానీహాల్, ద గాడ్ ఫాదర్ సిరీస్ లో నటించి ఆస్కార్ అవార్డు గెలుచుకున్నారు. 1970లో తొలిసారిగా హాలీవుడ్ లోకి ప్రవేశించారు. సుమారు 60కి పైగా చిత్రాల్లో నటించారు. చివరి సారిగా 2024 లో కామెడి సమ్మర్ క్యాంప్ లో నటించారు.

**NSD**

--------------------

**REV. GUJARAT-PRESIDENT**

సామాజిక పునర్నిర్మాణానికి విద్య అత్యంత ప్రభావశీల సాధనమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అహ్మదాబాద్‌లో నిన్న జరిగిన గుజరాత్ విద్యాపీఠ్ 71వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ... దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం మన జాతీయ ప్రాధాన్యత అని, స్వదేశీ ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులను కోరారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి స్వదేశీ విలువలను ప్రోత్సహిస్తూ, విద్యార్థులలో స్వయం సమృద్ధిని పెంపొందిస్తున్న సంస్థలను రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించారని గుర్తు చేస్తూ... దేశవ్యాప్తంగా స్వదేశీ ఉద్యమానికి గుజరాత్ విద్యాపీఠ్ విద్యార్థులను మార్గదర్శకులుగా రాష్ట్రపతి అభివర్ణించారు.

**NSD**

--------------------

**Union Education Ministry**

వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశ రుసుము, పరీక్ష ఫీజులను యుపీఐ ద్వారా స్వీకరించాలని కేంద్ర విద్యా శాఖ కోరింది. పరిపాలన ప్రక్రియను ఆధునీకరించడం, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సౌలభ్యం దృష్ట్యా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని సూచించింది. NCERT, CBSE, NVS, పాఠశాల విద్య మొదలైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పాలిత ప్రభుత్వాలకు ఈ మేరకు కేంద్రం లేఖలు రాసింది.

**NSD**

--------------------

**IMD - WEATHER**

కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లలో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న నాలుగు రోజుల్లో కేరళ, మాహే, తెలంగాణ,తమిళనాడు లలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

--------------------

**DAY TEST CRICKET**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ మూడో రోజున లంచ్ విరామ సమయానికి వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 217 పరుగులు వద్ద ఆడుతుంది. ఈ ఉదయం నాలుగు వికెట్లు కోల్పోయి 140 పరుగుల ఓవర్ నైట స్కోర్ తో వెస్టిండీస్ ఆట ప్రారంభించింది. భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 518 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లెర్ చేసింది. యశస్వీ జైశ్వాల్, శుభమన్ గిల్ అద్భుత సెంచరీలు సాధించారు. వెస్టిండీస్ 301 పరుగులు వెనకబడి ఉంది.

**NSD**

--------------------

**ICC Women's ODI Cricket World**

ఐసీసీ మహిళల వన్డే క్రికెట్ వరల్డ్ కప్ లో ఈ రోజు భారత జట్టు ఆస్ట్రేలియాతో తలపడుతుంది. విశాఖపట్నంలోని ఏసీఏ – వీడీసీఏ క్రికెట్ మైదానంలో ఈ మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------

**SANJIO** **DP-II**
**12.10.2025**

**TRUMP'S VISIT TO ISRAEL AND EGYPT**

US President Donald Trump is set to embark on a diplomatic visit to Israel and Egypt today, where he will address the Israeli parliament and participate in a signing ceremony of the Gaza peace deal. This is President Trump's first visit to Israel after he announced the ceasefire deal between Israel and Hamas. This visit also coincides with the implementation of the first phase of the Gaza Peace Plan. After Israel, Trump will head to Egypt, which held negotiations between Israel and Hamas after Trump unveiled the 21-point Gaza Peace Plan, which also included the disarmament of the Hamas group. The centrepiece of the visit will be a peace ceremony in the Egyptian resort city of Sharm El-Sheikh on Monday afternoon. More than 20 leaders including French President Emmanuel Macron and UK Prime Minister Sir Keir Starmer would attend the summit in Sharm El-Sheikh.

**<><> PAYAL/ANI/1139**

Prime Minister Narendra Modi extended his wishes to Dr Patrick Herminie on his victory in the Presidential Elections in Seychelles. In a social media post, the Prime Minister noted that the waters of the Indian Ocean are a shared heritage and nurture the aspirations and needs of the people of both nations. He expressed confidence that the time-tested, and multi-faceted relations between the India and seychlles will deepen and gain further momentum during Dr Herminie’s tenure as President.

**<><><>**

Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah

paid tribute to Rajmata Vijayaraje Scindia on her birth anniversary today. In a social media message, Prime Minister Modi stated that her efforts to serve society will never be forgotten. He noted that she played a key role in strengthening the Jana Sangh and BJP, was passionate about India’s cultural roots, and consistently worked to protect and promote them. The Prime Minister added that she dedicated her life to the service of the nation. Meanwhile, Union Home Minister Amit Shah highlighted that Rajmata Vijayaraje Scindia played a significant role in expanding the organization and making it popular among the masses.

**<><><>**

Canadian Foreign Minister Anita Anand is set to embark on a diplomatic visit to India, Singapore, and China from today to advance bilateral relations and cooperation with these countries as part of Canada's Indo-Pacific Strategy. During her visit to India, Anand will hold meetings with External Affairs Minister Dr S Jaishankar and Commerce and Industry Minister Piyush Goyal in New Delhi. The discussions will focus on advancing a framework for strategic cooperation encompassing trade diversification, energy transformation, and security issues. In addition to Delhi, Ms Anand will travel to Mumbai to engage with Canadian and Indian businesses fostering investment, job creation, and economic opportunities in both the countries.

**<><><>**

Union Education Ministry has urged schools across States and Union Territories (UTs) to adopt the Unified Payments Interface (UPI) for collecting admission and examination fees. The move is aimed at modernizing administrative processes and enhance convenience for parents and students. In a letter addressed to States, UTs, and autonomous bodies such as NCERT, CBSE, KVS, and NVS, Department of School Education and Literacy emphasized leveraging digital payment platforms like UPI, mobile wallets, and net banking to streamline financial transactions in schools.

**<><><>**

Hollywood legend Diane Keaton passed away at the age of 79 in California yesterday. The renowned actress was known for her Oscar-winning performance in 1977 film, Annie Hall and The Godfather series. Known for her unique brand of comedic timing and inimitable style, the legendary actress made her film debut in the 1970 romantic comedy Lovers and Other Strangers. Keaton appeared in more than 60 films, her most recent film was the 2024 comedy Summer Camp.

She was also known for starring roles in films including Father of the Bride, First Wives Club and Annie Hall, which won her the Academy Award for Best Actress in 1978.

**<><><>**

India will take on Australia in the ICC Women's ODI Cricket World Cup at ACA-VDCA Cricket Stadium in Visakhapatnam today. The match will start at 3 PM Indian Standard Time.

Last night, England defeated Sri Lanka by 89 runs at the R. Premdasa stadium in Colombo to register their third consecutive win in the tournament. Chasing a target of 254, Sri Lanka were bowled out for 164 runs in 45.4 overs. For England, Sophie Ecclestone scalped four wickets, skipper Nat Sciver-Brunt and Charlotte Dean took two wickets each while Linsey Smith and Alice Capsey claimed a wicket each.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Kerala, Mahe, Tamil Nadu, Puducherry, and Karaikal today. According to the IMD, Kerala, Mahe, Telangana, and Tamil Nadu are expected to witness thunderstorms with lightning and gusty wind during the next 4 days.

**SHUKLA::DIVYA MP-I 12.10.2025**

**BIHAR SEAT SHARING**

The NDA allies are likely to finalise their seat sharing for Bihar Assembly elections today. Senior leaders of BJP, Janata Dal (United), Lok Janshakti Party (Ram Vilas), Hindustani Awam Morcha, and Rashtriya Lok Morcha are in New Delhi to resolve the seat sharing issue. Following this meeting, an announcement on seat sharing is likely to take place.

Earlier, Bihar BJP President Dr. Dilip Jaiswal had announced that a formal agreement on seat sharing would be finalized by Saturday. However, the decision could not be announced yesterday after demands for more seats were raised by the Hindustani Awam Morcha, led by Jitan Ram Manjhi, and the Rashtriya Lok Morcha, led by former Union Minister Upendra Kushwaha. To resolve this deadlock, senior BJP leaders held separate meetings yesterday with Jitan Ram Manjhi and Upendra Kushwaha.

BJP National President J.P. Nadda also held continuous deliberations with

the party’s core committee members regarding seat allocation.The opposition Grand Alliance is also facing a similar deadlock over seat sharing. The Congress is opposing the proposal to allot more seats to Mukesh Sahani’s Vikassheel Insaan Party (VIP) and has also raised objections regarding the claim for the Deputy Chief Minister’s post. Meanwhile, the Left parties have expressed dissatisfaction over the delay in finalizing seat sharing. Yesterday, both the Rashtriya Janata Dal (RJD) and the Congress held separate meetings to discuss ways to resolve the differences. The Congress has also appointed observers to oversee the seat-sharing talks, but the issue remains unresolved.Today, a meeting is expected between Grand Alliance Coordination Committee Chairman and RJD leader Tejashwi Prasad Yadav and Congress leader Rahul Gandhi in New Delhi to try to end the stalemate over seat allocation.Meanwhile, the RJD, concerned over the delay in finalizing seat distribution, has directed many of its potential candidates for the first phase to start campaigning and preparing for nomination in their respective constituencies. RJD National President Lalu Prasad held an emergency meeting yesterday to discuss the issue. On the other hand, Asaduddin Owaisi’s AIMIM has announced its candidates for 32 constituencies.

**ISRAEL - HAMAS PEACE SUMMIT**

The Egyptian Presidency has announced that a high-level summit will be held in Egypt's Red Sea resort of Sharm el-Sheikh tomorrow to finalize an agreement aimed at ending the war in Gaza. The meeting, to be co-chaired by Egyptian President Abdel Fattah El-Sisi and US President Donald Trump, will bring together leaders from more than 20 countries including the UN Secretary-General Antonio Guterres.

The ceasefire deal between Israel and Hamas came into effect on Friday, following three days of intensive negotiations in Sharm El Sheikh between the two sides mediated by Egypt, Qatar, Türkiye and the United States. The first phase of the plan includes Israeli troop withdrawals from Gaza City, Rafah, Khan Younis, and the north, the opening of five crossings for aid, and the release of hostages and prisoners.

**SANJIO** **DP-II**
**12.10.2025**

**DAY TEST CRICKET**

In Cricket, West Indies were ______ for _______ in their first innings against India on Day 3 of the second Test at the Arun Jaitley Stadium in New Delhi when reports last came in. Earlier, West Indies resumed their play at the overnight score of 140 for four. West Indies are trailing by _______ runs. Yesterday, India declared its innings on 518 for 5 with Yashasvi Jaiswal and Indian skipper Shubhman Gill scoring brilliant centuries.

**<><> PAYAL/NET/1120**